## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIII/56/2022**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 16.07.2022 (శనివారం) నుండి 20.07.2022 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

రాష్ట్రంలో నైరుతి ఋతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి.

గడిచిన మూడు రోజులలో **ఉత్తర తెలంగాణా జిల్లాలో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు మరియు** రాష్ట్రంలో **చాలా చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు మరియు** చాలా చోట్ల **ఓ మోస్తరు నుండి** భారీ వర్షాలు విస్తారంగా కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 22-29 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల **తేలికపాటి నుండి** ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## హెచ్చరిక

- రాబోవు ఆది, సోమ, మంగళ వారంలలో ఉత్తర మరియు మధ్య తెలంగాణా జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.**
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వర్షాధార పంటలైన ప్రత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు, కంది మొదలైన పంటలలో గొర్రు లేదా గుంటకతో అంతరకృషి చేసి నేలను గుల్లపరిచి మరియు కలుపును నివారించవలెను.

## వరి

- నాట్లు వేసిన పొలాలు **మునిగి మొక్కల సంఖ్య దెబ్బతిన్నట్లు అయితే ఆ పొలాలను దమ్ము చేసుకొని మధ్య మరియు స్వల్పకాలిక రకాలతో నేరుగా విత్తుకోవాలి.**
- ఇప్పటివరకు నార్లు పోయని రైతాంగం, వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసుకోవాలి. వానలు తెరిపించినాక నేరుగా విత్తే పద్ధతిలో విత్తుకోవడము వలన సమయము మరియు పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు.
- నాట్లు వేసిన రైతాంగం కలుపు నివారించేందుకు నాట్లు వేసిన 7 రోజుల వరకు 800 మి.లీ. పెనాక్సులమ్ 0.97% + బ్యూటాక్లోర్ 38.8% మందును వేసుకోవచ్చును.
- నారుపీకడానికి వారం రోజుల ముందు రెండు గుంటల (200 చ.మీ.) నారుమడికి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ 3G గుళికలను వేసుకోవాలి.

## మొక్కజొన్న

- **మొక్కజొన్న పంట లేత దశలో తేమకు చాలా సున్నితం మరియు అధిక నీటినిలువను తట్టుకోలేదు కావున పొలం నుండి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి.**
- ఈ సమయంలో అధిక తేమ వలన భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఏపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.

- తక్కువ కాల పరిమితి గల మొక్కజొన్న రకాలను జులై 31 వరకు నాట్లువేసుకోవాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు కిలో విత్తనానికి 6.0 మి.లీ. సాయంట్రానిలిప్రోల్ + థయోమిథాక్సామ్ తో విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే తొలిదశలో మొక్కలను కత్తెర పురుగు బారినుండి కాపాడుకోవచ్చును.
- **వర్షాలు పూర్తిగా ఆగిన తర్వాత ఆదనపు మోతాదుగా ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15 కిలోల పోటాష్ ను వేసుకోవాలి.**

**ప్రత్తి**

- ప్రత్తి పంటను జులై 20వ తేది వరకు విత్తుకోవచ్చు.
- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గినా తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 రోజుల వయసున్న పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం. మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెను.
- పంట త్వరగా కోలుకోవడానికి పాలిఫిడ్ (19:19:19) **లేదా మల్టీ-కే (13-0-45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.**
- **పంట విత్తిన 20-25 రోజులలో వచ్చే గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి 2 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ + 1.25 మి.లీ. పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందులను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ళను నివారించుటకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- చీడపీడల ఉధృతి పెరగకుండా 2.5 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మరియు 5 మి.లీ వేపనూనె లేదా 2 మి.లీ ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వలన 25 రోజుల పంటలో అంతరకృషి చేయడం వీలుకాని చోట 250 మి.లీ. ఇమాజితాపిర్ 10% SL లేదా 40గ్రా. ఇమాజితాపిర్ + ఇమాజమాక్స్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి గడ్డి మరియు వేడల్పాకు కలుపు జాతి మొక్కలను నివారించ వలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- **సోయాచిక్కుడు పంటలో కాండం కుళ్ళు తెగులు గమనించినట్లయితే 2.5 గ్రా కార్బండాజిమ్ + మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**కంది**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో ఫైటాప్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**చెరుకు**

- వర్షాలు ఆగిన తరువాత ఎకరాకు 50 కిలోల పొటాష్ మరియు 50 కిలోల యూరియా మొక్కల మొదళ్ళ దగ్గరగా గుంటలు చేసి కప్పివేయాలి. ఒకవేళ అలాంటి సందర్భాలలో నీరు తీయలేని పరిస్థితులలో **2.5 గ్రా. యూరియా మరియు 2.5 గ్రా. పొటాష్ ఎరువులను లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231